



విశ్వం అర ఫర్లాంగు దూరం నుంచే తన మేనమామ కృష్ణమూర్తి ఇల్లు గుర్తుపట్టాడు. ఎందుకంటే అది హైదరాబాద్‌కు దూరంగా మియాపూర్ అనే ప్రాంతాల్లో పొలాల్లో విసిరేసినట్టు ఉంటుంది. పైగా ఆ పొలాల్లో ఐదారు ఇల్లు మాత్రమే ఉన్నాయి. వాటిలో ప్రత్యేకమయింది - కళ్యాశ్రమ్... కృష్ణమూర్తిగారు వృక్షశాస్త్రంలో డాక్టరేట్ చేశాడు. ఈ మధ్యనే రీడర్‌గా రిటైర్ అయ్యాడు. కానీ ఆయన చూడ్డానికి యాభై ఏళ్ల వాడిలా కన్పిస్తాడు ఎప్పుడూ సంతోషంగా ఉండడం, లేకపోతే నిశ్శబ్దాన్ని పాటించడం, అదీ కుదరకపోతే పుస్తక ప్రియుడిగా మారి, తనదే అయిన ఓ లోకవాసిగా అవతారం ఎత్తడం ఆయనలో ప్రత్యేకతలు.



# పుష్పరాగం

శ్రీ సుభా

**వారం వారం కథా ప్రభ**

విశ్వం ఆటో దిగాడు. గేటు తెరుచుకుని ఓసారి చుట్టూ చూశాడు. ఇంటిముందు వంద అడుగుల వైశాల్యంలో వదిలిపెట్టిన జాగాలో పెంచిన పెద్ద లాన్, వాటర్ పాండ్లు, పూలచెట్లూ విశ్వాన్ని చూసి "లోపలికి రండి" అన్నట్టుగా ఆకుల ద్వారా, పూలద్వారా ఆహ్వానించాయి. వీధి తలుపు రెక్క ఒకటి తెరిచి ఉంది, అప్పుడు కృష్ణమూర్తి వాలు కుర్చీలో నడుం వాల్చి ఉన్నాడు. ఆయన మొహానికి అడ్డుగా - ఆయన రెండు చేతులా పట్టుకుని ఉన్న పుస్తకం తన పేరు 'అభిజ్ఞాన శాకుంతలం' అని చెప్తోంది. ఆయనకు తెలుగు, సంస్కృతం క్షుణ్ణంగా వచ్చు. ఇంగ్లీషు సరేసరి! ఇక వృక్ష శాస్త్రంలో ఘనాపాఠీ!! "మామయ్యా" అన్నాడు విశ్వం ఊహూ.. అతనికి మౌనమే జవాబుగా దొరికింది. విశ్వానికి నవ్వొచ్చింది. మామయ్య తన రాకను ఎప్పుడు గమనిస్తాడో వేచి చూద్దామని సింగల్ సోఫాలో కూర్చుని చేతి వాచీని చూసుకుంటూ ఉండిపోయాడు.

ఐదు నిముషాల తర్వాత, పాలగ్లాసు తీసుకుని హాల్లోకి వచ్చిన లలితగారు ముందు విశ్వాన్ని చూసి 'ఎవరూ' అని ప్రశ్నించి ఆపైన 'నువ్వటోయ్, విశ్వం' అనేసి, భర్త దగ్గరగా వెళ్లి "స్వామీ! మనింటికి ఎవరో వచ్చారు, గమనించారా" అంటూ భర్తను వాస్తవంలోకి లాక్కొచ్చింది.

కృష్ణమూర్తి పుస్తకం మడిచి, ఆపైన విశ్వాన్ని చూసి, "ఎప్పుడు వచ్చావురా? అమ్మా నాన్నా, అన్నయ్యా ఎలా ఉన్నారు" అంటూ పలకరించాడు.

విశ్వం సమాధానం చెప్తున్నాడు.

లలితమ్మ నవ్వుతూ 'అత నెప్పుడు వచ్చాడో పాపం, మీరు పలకరిస్తే ఏమనుకుంటారోనని బొమ్మలా కూర్చుని ఉన్నాడు. మీ తన్మయత్వం, పరాకూ అలా ఉన్నాయి..." అంది.

"శకుంతల నవ మల్లికకు, మామిడి చెట్టుకూ పెళ్లి జరిపిస్తోంది. ఆ ఘట్టంలో లోకం తెలియలేదనుకో. కాళిదాసుగారి ప్రతిభ అలాంటిది. ఊపిరి తీసుకోనివ్వడు...

"అసలు మనం ఓ లోకంలో ఉన్నట్టు మీకు తెలుసా" అంటూ లలిత లోపలకు వెళ్లింది.

విశ్వం హాలు పరకాయించి చూస్తున్నాడు. ఓ గోడకు వేసిన ఆయిల్ పెయింటింగ్ అందులో ఉన్నది ఒకే ఒక పొడవాటి చెట్టు. దూరంగా వనం ఉన్న దృశ్యం. ఆ చెట్టుకు శిఖరాగ్రాన పూసిన పువ్వుగా సూర్యబింబం. మరో గోడకు అదే చిత్రకారుడు గీసిన పెయింటింగ్. పూల చెట్లు మీద తలక్రింద చెయ్యి పెట్టుకుని వయ్యారంగా పడుకున్న ఓ సుందరాంగి. ఓ మూలగా స్టాండ్ మీద శ్రీ అరవిందో బస్ట్ సైజు పాలరాతి విగ్రహం.

లోపలి నుంచి లలితమ్మ కాఫీ తెచ్చి విశ్వం చేతికి ఇచ్చి, అందర్నీ పేరుపేరునా అడుగుతోంది. విశ్వం ఒక్కొక్కళ్లగురించి చెప్పి, "నువ్వెలా ఉన్నావ్ అత్తయ్యా?" అని అడిగాడు.


"ఆ విషయం మీ మామయ్యను అడగవోయ్. ఎందుకంటే - నేనేదయినా చెప్పాననుకో - ఆడవాళ్లు తమ ఆరోగ్యం గురించి ఎప్పుడూ నిజం చెప్పరు, అంటూ ఆట పట్టిస్తారు" అనేసి భర్తని చూసి, "అంతేనాండీ" అంది.

"నాకేం తెలుసోయ్..."

"విశ్వం! మీ మామయ్య నన్నెప్పుడూ పట్టించుకోరయ్యా. అది అందరికీ తెలిసిన విషయమే. అస లీ పెద్ద మనిషి, ఏ చెట్టుకో, పుట్టకో పుస్తే కట్ట వలసిన మనిషి..."

కృష్ణమూర్తి గలగలా నవ్వేశాడు. విశ్వానికి అది నవ్వు అన్పించలేదు. ఆనందభైరవి రాగం అన్పించింది.

"అవునురా విశ్వం... నిజం చెప్పమంటావా? మా పెళ్లి చూపులనాడు, మొదట మీ అత్తయ్య నాకు పింక్ రెడ్ గులాబీలా కన్పించింది... ఏమిటా ఇది అని మళ్లీ చూశాను.. పారిజాత కుసుమంలా ఊగుతూ కన్పించింది. కళ్లు నులుముకున్నారు.




పెద్దవి చేసి చూశాను - అప్పుడు అచ్చు మచ్చు అరవింద పుష్పంలా దర్శన మిచ్చింది. అంతే నాకు అమ్మాయి నచ్చిం దనేశాను. దీ న్నే మనాలంటావ్?"

ఈసారి నవ్వడం లలితగారి పని అయ్యింది. ఆ నవ్వులో పొడవాటి జీవితానుభవం - పండి, బిడియపడి, తేరుకోవడం కన్పిస్తోంది. ఆవిడ తన నవ్వుని కుడి చేతిని పెదాల మీదకు తెచ్చుకుని ఆపుకుంటూ, తర్వాత అదే చేత్తో తల నోపక్కగా రాసుకుని - ఆపైన ఎడం భుజం మీద ఉన్న వమిట కొంగును కుడిభుజం మీదకు లాక్కుంటోంది.

"అత్తయ్యా! ఈ ఇల్లు చూడ్డానికి చాలా బావుంది. కానీ ఇంత చిన్నిల్లు కట్టారేం? రెండు వేల గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లంటే, ఆశ్చర్యమే..." విశ్వం అడిగాడు.

'ఏమండీ వింటున్నారా? విశ్వం మాటలు...'

"అసలు ఈ కాంక్రీటు భవనం వద్దు... పర్ణశాల వేస్తానన్నాను. మీ అత్తయ్య పడనివ్వలేదు."

"చూశావుగా విశ్వం! ఇంటి ముందు, చుట్టూతా ఎంత స్థలం వదిలేశారో. ఈ పెద్ద పెద్ద చెట్లు ,మొక్కలూ, పూల వృక్షాలూ అంతా బాగానే ఉంది. ఆయన సంపాదనలో చాలాభాగం వీటి పోషణకే పోతోంది. ఫారిన్ వెళ్లినప్పుడల్లా ఏవేవో మొక్కలు కొని తెచ్చుకుంటారు. అయినా ఫర్వాలేదు కానీ వీటి చాకిరీతో నా నడుం పడి పోతోం దనుకో. ఏ మొక్క వాడినా, ఏ పువ్వు వడిలినా - ఆ రోజంతా నాకు మూడినట్టే."

కృష్ణమూర్తి భార్య మాటలకు చిన్నగా నవ్వి, కళ్లజోడు సర్దుకున్నాడు."పిల్లల్ని పెంచడం కాదోయ్. మొక్కల్ని పెంచి పెద్ద చేస్తేనే మన సత్తా ఏమిటో బయట పడేది. అవి ఎదిగి, పెరిగి మన కిచ్చే మానసిక ఆనందం, పిల్లల వల్ల దొరుకుతుందం టావా? మనిషి తను ఎదుగుతూ తన ఆలోచనల్నీ, తద్వారా హృదయాన్నీ మలిన పర్చుకోవడం మొదలు పెడతాడు. అదే మొక్కయితే ....తను పూలు పూసి ఆ సువాసనలతో గాయపడ్డ ప్రతీ హృదయానికీ వైద్యం చేస్తుంది."

విశ్వం నవ్వాడు.

లలిత ఓసారి గడియారం వైపు చూసి, "విశ్వం! నువ్వులేచి స్నానం చేయి. ఎప్పుడనగా తిన్నావో - త్వరగా వంట కానిస్తాను..." అంటూ కుర్చీలోంచి లేచి లోపలికి వెళ్లింది.

"ఒరే విశ్వం! ఈ వేళ మనిద్దరం కలసి మా మొక్కలకు నీళ్లు పోద్దాం. ఆ తర్వాత స్నానం చేదువుగాని పాంట్ మార్చి లుంగీ వేసుకో..." అంటూ లోపలికి వెళ్లి తను నిక్కరూ, బనీను వేసుకుని వచ్చాడు.

విశ్వం షర్ట్ పాంటూ విప్పి లుంగీ కట్టాడు.

ఇద్దరూ ఇంటి ముందరున్న లాన్‌లోకి వెళ్లారు. విశ్వం చుట్టూ చూశాడు. ఎక్కడా మాట అలికిడి లేదు. అలిసిన వెలుతురు. తూర్పు వైపు నుంచి వచ్చే సన్నని గాలి తాకిడికి పెద్ద చెట్లు తమ లేత పాటి కొమ్మలతో జవాబుగా ఊగుతూంటే, నేలమీద పరుచుకుని హరిత రంగుల నాడుల్లాంటి కొమ్మలతో ఉన్నవి - చంటి పిల్లాడు చటుక్కున పిలుపుకు తలెత్తి చూసినట్టు సుతారంగా కదలికలు చేస్తున్నాయి.

"విశ్వం! మొదటిసారి మా ఇంటికి వచ్చావు నువ్వు. మా వనం అందుకే నిన్ను కొత్తగా చూస్తోంది. పరిచయం చేస్తాను.."

"మన బంధుత్వం వాటి కీ పాటికి తెలిసే ఉంటుందిలే..."

వీధి గుమ్మానికి ఎదురుగా కొంత దూరం వదిలిన తర్వాత, దీర్ఘ చతురస్రాకారంలో లాన్. అందులోని ఆకుపచ్చ గడ్డి తివాసిలా పెరిగింది. పదిమంది అందులో కూర్చుని ఈజీగా రిలాక్స్ కావచ్చు. లాన్‌కు నాలుగు మూలలా గుండ్రంగా ఆరడుగుల కైవారంలో ఒకదాంట్లో గులాబీలు, మరొక దాంట్లో డాలియాలు... క్రోటన్లు... చామంతులు... లాన్ పక్క నాపరాళ్లతో రెండడుగుల నడవ... నడవ నానుకుని లాన్‌కు కుడి ఎడమల వాటర్ పాండ్స్, లాన్ చుట్టూ, వాటర్ పాండ్స్ చుట్టూ పచ్చదనానికి సవాల్‌గా ఎర్రగా పాకే అల్లామండాకాథరిలుకాల క్రీపర్లు... ప్రహరీ గోడమీద రెయిలింగ్స్ వేశారు. వాటిమీద ఎరుపు, తెలుపు పింక్ కలర్ బోగన్‌విల్లాలు.

ఆ వాతావరణం విశ్వాన్ని కొత్త మనిషిని చేసింది. కృష్ణమూర్తి మోటార్ ఆన్ చేసి. మొక్కలకు నాజూగ్గా నీళ్లు పోస్తున్నాడు.

"చూడు విశ్వం! ఇది ఇంటి ముందు భాగం. అలా తూర్పు వైపుకు పోదాం పద..."

అక్కడ తులసి, మందారాలు, మల్లెతీగలు, ఒక్కొక్క చెట్టు కాదు గుంపుల మాదిరి..

"మనలాగే వీటికీ ఈ పగటి ఎండకు ఉక్కపోసి తెగ బాధ పడతాయి. కాస్త నీళ్లు తగిలితే మనలాగే ఫ్రెష్ అవుతాయి. ఆ తర్వాత చూడు - వాటి తల లూపడాలూ, ఊగిసలాటలూ.."

విశ్వం నవ్వేశాడు.

"విశ్వం! తెల్సుకోగల్గితే ఇవి మనతో మాట్లాడతాయి. మన భాషను అర్థం చేసుకుంటాయి."

"అలానా?"

"ఈ చెట్టు చూడు.. దీని పేరు కాఫిర్ లిల్లీరా... దీని ప్రత్యేకత ఏమిటో తెలుసా... ఇవి మనలో ఉండే అహంకారాన్ని తగ్గించి ఆ చోటులో ప్రేమభావాన్ని నాటుతాయి.."

విశ్వం మళ్లీ నవ్వాడు. ఇద్దరూ దక్షిణం వైపు వెళ్లారు. అక్కడ ఓ పది యూక్లిప్టస్ చెట్లు ఎత్తుగా ఎదిగి ఉన్నాయి. కృష్ణమూర్తి గారు అక్కడ ఉన్న ఇతర చెట్ల పేర్లు చెబుతున్నాడు.

"దీని పేరు కాండీ కింగ్.. ఇది దేవుని పిలుపునూ, ఆయన కరుణా కటాక్షాలను ముందుగా గ్రహిస్తుందంటారు. ఇది మార్నింగ్ గ్లోరీ.. ఈస్తటిక్ సెన్స్ అని మనం అంటూంటాం చూడు - దాని ప్రతిరూపం... ఆ... ఇది పెరలీ గేట్... మనలో స్వీయాపేక్షతను తొలగించి సర్వాన్నీ దైవానికి అంకితం చేసే తత్వాన్ని పెంచుతాయి..."

ఇద్దరూ అక్కడి నుంచి పడమటి వైపు వెళ్లారు. రెండు కొబ్బరి చెట్లు దూరందూరంగా ఉన్నాయి. వాటి మధ్య ఎత్తుగా ఎదిగిన పారిజాతపు చెట్లు.

"ఇవి చూడు.. ఇవి ఇండియన్ లిలాక్. వీటి రేకులు చూడు. ఎలా వంకీలు తిరిగి ఉన్నాయో... ఇవి నక్షత్రాలకు నకళ్లు. ఇవి చంపకాలు.."

తిరిగి నాలుగు అడుగులు వేశారు. "ఇవి జిన్నియా పుష్పాలు అదిగో ఆ రెండూ టీక్ చెట్లు. ఈ టాంక్‌లోవి అరవిందాలు. సృష్టిలో అరవిందం తరువాతే ఏ పుష్పాన్నయినా చెప్పాలి. మనిషిలో స్వచ్ఛతకు, పరిపూర్ణతకు, దైవాంశకు ఈ అరవిందాలు ప్రతీకలు.."

కృష్ణమూర్తి గారు నిశ్శబ్దంగా నాలుగు అడుగులు వేసి అక్కడ ఉన్న క్రేన్ కుర్చీలో కూర్చుని విశ్వానికి కుర్చీ చూపించాడు. అప్పటికే ఏడు గంటలయ్యింది.

"నా సొదతో నిన్ను విసిగించా నేమిట్రా?"

విశ్వం- "లేదు మామయ్యా.. ఏవో చెట్లూ, చేమలూ అనుకోవడమే గాని వీటి వెనుక ఇంత కథ ఉంటుందంటే ఆశ్చర్యం వేస్తోంది.."

"నేను బోటనీ చదువుతానంటే మా నాన్న మొదలు, ఇంట్లో అందరూ వెక్కిరించారు. పంతం పట్టి చదివాను. ఇన్నేళ్ల తర్వాత నాకు ఒకటే అర్థం అయిందిరా. మనుషుల కన్నా చాలా చాలా ఉన్నతమైనవీ, ఉత్తమమయినవీ ఈ వృక్షాలూ, మొక్కలూ, పూవులూ..."

'మామయ్యా! పుష్పాలకు గుప్త జ్ఞానం ఉంటుందని ఎవరో అనగా విన్నాను, నిజమేనా?'

"అది సత్యమేరా.. మన విన్నపాలను, ప్రార్థనలను అవి ట్రాన్స్‌మిట్ చేయగలవు. కానీ వాటిని కదిలించే శక్తి మనం పొందగల్గాలి. మేఘసందేశం చదవలా. యక్షుడు తన ఆవేదన ఎవరితో చెప్పుకున్నా డంటావ్.. మనుషులతో కాదో వృక్షాలతోనే!! శకుంతల తన ప్రేమనూ విరహాన్ని ఎవరికి విన్నవించుకుంది? - వీటికే కదా..." కృష్ణమూర్తి గారు ఆగి అన్నాడు. మళ్లీ "కాళిదాసు కవిత్వంలో ముఖ్యంగా నాటకాల్లో వృక్షాల్నీ, పుష్పాల్నీ పాత్రలతో సమానంగా నడుపుకు వచ్చాడు. ఆయన తోచకీ పని చేశాడంటావా? కాదే విజ్ఞానంతో.."

'మామయ్యా.. ఒక మాట అడుగుతాను. నీ కీ తత్వం ఎలా అలవడింది? ఎంతో మంది బోటనీ చదువుతారు. కానీ అందరూ నీలా, ఇలా' విశ్వం ఆగిపోయాడు.

"కొంతవరకూ నా చదువు. ఆపైన సంస్కృతం నేర్వడం, సాహిత్యం మీద మక్కువా ఇవి నాకు దోహద పడ్డాయనుకుంటాను. పైగా ఏదో, ఓ యూనివర్సిటీ వాళ్లు, పిలిచి వాళ్ల విద్యార్థులకోసం పుస్తకాలు రాయమనడం, ప్రభుత్వం వాతావరణం కలుషితం మీద సెమినార్స్ నడుపుతూ, వారి కమటీకి నన్నే పెద్దగా నియమించడం. దీన్తో పుస్తకాల్లోకి లోతుగా వెళ్లి పరిశీలన చేయవల్సి వచ్చేది.

ఆ తహతహతోనే కాళిదాసు - విక్రమోర్వశీయం, అభిజ్ఞాన శాకుంతలం, కుమార సంభవాల్లో వృక్షశాస్త్రం, ఏ మేరన తన పాత్ర నిర్వహిస్తూ వచ్చిందో చూశాను. ఆయన అడుగడుగునా చెట్ల గురించీ పువ్వుల గురించీ, వాటి ప్రాముఖ్యం గురించీ చెబుతాడు. నాయికా నాయకులతో పాటు పుష్పరాజాలన్నీ పాత్రలై మనల్ని గిలిగింతలు పెడతాయి. ఆయన ఒక్కడే కాదు - ఆనాటి మహారచయితలందరు ఈ శాస్త్రంలో నిష్ణాతులే అన్పిస్తుంది. అవన్నీ చదువుతూంటే నాలో తపన, ఆతృత ఆశ్చర్యం పెరగడం మొదలు పెట్టాయి. ఆ గ్రంథాల్లో నాకు అర్థమయ్యింది - అందరికీ చెప్పాలని కోరికను ఆపుకోలేక - ఈ ఏళట పాఠకులకోసం ఏదో రాస్తూ పోతున్నాను. మా గార్డెన్‌లో ఇన్ని చెట్లు నాటడంలో పెంచడంలో కొంత సైంటిఫిక్ ఎప్రోచ్ ఉంది. ఆధ్యాత్మికతా


DAP
బ్రాహ్మీవిటా
గ్రాన్యూల్స్
శంఖపుష్పి బ్రాహ్మీల మిశ్రమం


- బ్రాహ్మీవిటా చాతుర్యం
- చదివిన ఉండును జ్ఞాపకం
- చేయును పరీక్ష ఉత్తీర్ణం

Available in all Medical Shops




జ్ఞాపక శక్తిని పెంచి మానసిక వికాసాన్ని కల్గిస్తుంది

DECCAN AYURVEDASHRAM PHARMACY LTD.
Saidabad, Hyderabad-500 059, A.P.
bajaj group




భావనా ఉంది.''

విశ్వం మేనమామ వైపు చూశాడు. "నేను ఇంటర్‌లో ఉండగా మా హెడ్ ఆఫ్ సెక్షన్ ముత్తుస్వామి గారు ట్రీస్పిరిట్సు గురించి చెబుతూ మొదటి రోజు పాఠం మొదలు పెడితే - మేం నవ్వేశాం ఆ రోజు!! అయినా ఆయన కోప్పడలేదు. ఈవేళ మీతరం వాళ్లు నా మాటలు విని నవ్వినా. నేను తప్పుపట్టను!!

సరిగ్గా అప్పుడే బయట నుంచి ఓ అమ్మాయి వచ్చింది. వస్తూనే కృష్ణమూర్తి దగ్గరకు వెళ్లి 'తన చేతిలోని లిల్లీ పుష్పాలు ఆయనకు అందజేసి, వంగి ఆయన పాదలను తాకింది... ఆ పైన, "ఆంటీ ఉన్నారా అంకుల్" అని అడిగింది... ఆ తర్వాత విశ్వంవైపు కొత్తగా చూసి తల వంచుకుంది.

కృష్ణమూర్తి విశ్వం వైపు చూసి, "ఈమె మా కొలీగ్ రామారావు గారి అమ్మాయి! పేరు కృష్ణవేణి, బోటనీలో రీసెర్చ్ చేస్తోంది... అదిగో... అదే ఇల్లు వీరిది...'' అని 'ఇతగాడు నా చెల్లెలు రెండో కొడుకు మద్రాసులో ఉంటాడు. పేరు విశ్వం. రిలయన్స్‌లో ఇంజనీర్...' అంటూ ఒకర్నొకర్ని కి పరిచయం చేశాడు.

కృష్ణవేణి చేతులెత్తి నమస్కరిస్తే విశ్వం అదే పని చేశాడు.

కృష్ణవేణి లోపలకు వెళ్లింది.

"ఇంకా పెళ్లి కాలేదు. పై అమ్మాయికి మొన్ననే చేశారు. చదువులో దిట్ట.'' ఇంతలో లోపలి నుంచి లలిత, కృష్ణవేణీ వచ్చారు.

"వెడతాను ఆంటీ... అయితే ఓ రెండు నెలల పాటు మీకూ, అంటీకీ ఆటవిడుపు...''

'మీ అత్తయ్య చెప్పిందేవిటి... ఎప్పటి నుంచో అనుకుంటున్నాం అమ్మా, ఉత్తర దేశయాత్ర చేయాలని... ఇన్నాళ్లకు కుదురుతోంది...''

"ఆంటీ! కాశ్మీర్‌లో అంకుల్‌ని అస్సలు ఒంటరిగా వదలద్దు... మీరు పరాకుగా ఉంటే ఇట్టే ఏ ఏపిల్ చెట్టుకో, మంచు పుష్పాల్లోకో అదృశ్యమయిపోతారు....''

"నాకే హాయిలే... పోరు తప్పిందను కుంటాను...'' అంది లలితమ్మ నవ్వుతూ...

కృష్ణమూర్తిగారు లేచి స్కై పూవులూ, ఊదారంగులో ఉన్నవి కోసి కృష్ణవేణి చేతిలో పెట్టాడు.

"ఆ అమ్మాయికి ఇష్టమైన పూవులు ఆమె కోసుకుంటుంది. ఇన్ని రకాలు ఉండగా...''

'మావయ్యా... వ్యక్తిని బట్టీ, వ్యక్తిత్వాన్ని బట్టీ వాళ్లకు కావల్సిన పువ్వులు ఇస్తారు... పెద్దవారు...' అంది కృష్ణవేణి.

లలితమ్మ విశ్వాన్ని చూసి, "నువ్వు లేచి స్నానం కానివ్వయ్యా... మీరూ కదలండీ'' అంది బతిమ లాడుతూ

విశ్వం భోజనం చేసి ఆఫీసు పని మీద బయలుదేరాడు. కృష్ణమూర్తి "సాయంత్రం త్వరగా వచ్చేయిరా... భోజనం చేసి కాస్త రెస్ట్ తీసుకో... రేపు మళ్లీ ఎక్కడో రిపోర్ట్ చేయాలన్నావు కదా?'' అన్నాడు.

"అవును... రేపు కలకత్తాలో మావాళ్లందరూ కలుస్తాం. అక్కడో కొత్తప్రాజెక్ట్‌మొదలవుతోంది...'

'' విశ్వం బయటకు వెళ్లడానికి గేటు తెరిచి ఓసారి మౌనంగా ఇంటివైపు చూసి కళ్లు మూసుకున్నాడు.

కృష్ణమూర్తి విశ్వాన్ని గమనిస్తూనే ఉన్నాడు. చిన్నప్పుడు ఎప్పుడో తను విశ్వానికి చెప్పిన విషయం అది! ఇంట్లోంచి వెళ్లే ముందు. ఆ ఇంటిలో వ్యక్తులు - ఇంటికి "శెలవు తీసుకుంటున్నాను... మళ్లీ వస్తాను... ఏం'' అంటూ ఆప్యాయంగా చెప్పి వెళ్లాలని - ఓ కథగా చెప్పాడు.

ఆ సాయంకాలం కృష్ణమూర్తి, విశ్వం మామూలుగా మొక్కలకు నీళ్లు పోశారు. లలిత- గోంగూర పచ్చడి, ఉల్లిపాయ పులుసు, అప్పడాలు, వడియాలు చేసి అద్భుతమైన విందుకు అంకురార్పణ చేసింది.

తొమ్మిది గంటల తర్వాత కృష్ణమూర్తి గారూ, విశ్వం డాబా మీద పడుకున్నారు. విశ్వం - కృష్ణమూర్తికి నిద్ర పట్టిన తర్వాత డాబా మీద అటూ ఇటూ తిరిగాడు. ఓ పక్క నుంచి నైట్‌క్వీన్ మీదగా వస్తున్న గాలి అతన్ని పరిమళ భరితుణ్ణి చేస్తోంది. పైనున్న నక్షత్రాలను, దొడ్లోఉన్న చంపకాలు వెక్కిరించడం; మొగ్గల రూపంలో ఉన్న బొడ్డు మల్లెలు పైనున్న పాలపుంతను సవాలు చేయడం; నీలి ఆకాశం నిశారహస్యాలను వివరిస్తూంటే వాటర్ పాండ్‌లో ఉన్న నీలికలువలు నిశ్శబ్దంగా వాటికి చెవి వొగ్గడం... హేమంత కాలాన్ని చేమంతి చెట్లు ఆకులతో ఆటలాడిస్తూంటే, తన బహుళ పంచమి జ్యోత్స్నతో పృధివి మీద చీకటిని ఆసాంతం తరిమి కొట్టలేకపోయిన చందమామ- పున్నమి రోజున భరతం పడతానని గొప్పలు పోవడం.... విశ్వం మనసు ఎటో పోతోంది...

విశ్వానికి చటుక్కున అరవింద గుర్తొచ్చింది. రెండువందల మైళ్ల దూరంలో విజయవాడలో ఒక డాబా ఇంటిలో, ఒక గదిలో నిద్ర రాక ఆలోచనలు అల్లుకుంటూనా, బాధలు శరీరాన్నీ, భయాలు మనసునూ వేధిస్తూంటే తలను మోకాళ్లకు ఆనించి మంచం మీద కూర్చుని ఉంది... క్షణం ఆగి బెడ్‌లైట్ వెలుగుని ఆసరా చేసుకుని, పుస్తకం తెరిచి, అది చదవలేక పక్కన పెట్టి ఓసారి నిట్టూర్చి - బయట నుంచి భయపెడుతూ కన్పిస్తున్న చీకటి చూసి తలదించుకుంది. కాసేపు ఆగి మంచం పక్క స్టూల్ మీద ఉన్న కూజా అందుకోబోయి అది చేతికి అందక నేలపా లయితే ఆపైన పగిలితే, ఆ అలికిడికి పక్కగదిలోంచి తల్లివచ్చి నిద్రపోలేదా అని అడిగితే, అరవింద కళ్లెత్తి తల్లిని చూడలేక కచూపు తప్పించింది. ఊహూ అనే పొడి మాటతో సరిపెట్టి, మంచం మీద వాలిన అరవింద లీలగా కన్పిస్తోంది.

అంతకు పూర్వమే పాదుకల వాత పడి మెలకువ వచ్చిన కృష్ణమూర్తి మేనల్లుడి విన్యాసాలు చూసి, అనుమాన పడి "ఏరా విశ్వం నిద్రపట్టలేదా? ఆలోచనల్లో మునిగి, ఈదులాడ్డం చేతకాక..''

# డాక్టర్ డాక్టర్ ... ప్రొ॥ హరిశర్మ

సాంబు (మద్రాస్)

ప్ర : Mauntoux - + ఎంత వచ్చినా పెద్ద వారిలో దానిని లెక్కించనక్కర లేదంటారు? ESR హెచ్చినా లెక్కించరాదంటారు. నార్మల్ రేంజ్‌లో ఉంటే చాలంటారు. లింపోసైట్స్ హెచ్చైనా అది మరేదో దీర్ఘకాలిక ఇన్‌ఫెక్షన్ వల్ల కావచ్చునంటారు. ఛాతీ ఎక్స్-రే సాధారణంగా ఉంటే T.B. ని మరిచిపొమ్మంటారు.

స్కెలిటల్ టి.బీ. ప్రారంభంలో ఎక్స్-రే, మామూలుగానే వస్తుందని రేడియాలజిస్టులు చెబుతున్నారు. వారు ఎముకల టీ.బీ. వల్ల వచ్చే మార్పులు తొందరగా బయట పడవంటున్నారు.

అందరూ ప్రారంభ దశలో వ్యాధిని గుర్తించడం అవసరం, డిఫార్మిటీ లేకుండా యూస్‌ఫుల్ మూవ్‌మెంట్స్‌లో టీ.బి. ఎఫెక్టెడ్ జాయింట్‌ని కాపాడుకోవచ్చునంటున్నారు. కానీ నేను చూసిన స్కెలిటల్ టీ.బి. పేషంట్లందరి విషయంలోనూ, ఒకే డాక్టర్ను నమ్ముకున్నా టీ.బీ. ముదిరాకనే చికిత్స ప్రారంభమయ్యింది. న్యూరో ఫిజీషియన్ లాగ, ఆర్థో ఫిజీషియన్ అనే స్పెషాలిటీ కూడా వస్తే బాగుండుననిపిస్తోంది. ప్రారంభంలోనే చికిత్సకు నోచుకున్న ఎముకల టీ.బీ. కేసులు నాకు తెలిసి చాలా వరకు జనరల్ ఫిజీషియన్స్ వల్లనే.

జ : మీరు రాసిన స్టేట్‌మెంట్స్ అన్నీ సరికావు. ప్రారంభదశలో ఉన్న ఎముకల వ్యాధులను సరిగా తెలుసుకొనేందుకు ఇప్పుడు కొత్త కొత్త పరీక్షలు వచ్చాయి. ఉదా: Radionucleide Bone Scan, MRI etc. ప్రారంభంలోనే కనుక్కోవడం అన్నది చాలా సార్లు చేయవచ్చు, కానీ మీరు చెప్పినట్లు clinical Suspicion అన్నది ముఖ్యం. Hutchison అందుకే ఇలా అన్నారు. "What the mind does not know the eyes do not see" ముఖ్యమైన విషయం ఏంటంటే- డాక్టరుకు వ్యాధిని గురించిన సరియైన పరిజ్ఞానము, అవగాహన ఉండటం. (ఇది ఇప్పటి శిక్షణలో లోపిస్తున్నది). అందుకే ఈ శాస్త్రావగాహన ఎవరికి ఉంటే వారు మొదట్లోనే వ్యాధిని గుర్తిస్తున్నారు, దీనికి physicians, surgeons అన్న భేదం ఉండదు.

orthopaedicsలో Surgery అనేది ఒక ముఖ్యమైన అంశం. Skeletal TB ఒకటి కాక ఇంకా చాలా రకాల అస్థి సంబంధితమైన వ్యాధులన్నీ ఈ శాస్త్ర సంబంధమైనవి. ఒక వైద్య విధానంలో ఒకో వ్యాధి కోసం ఒక కొత్త శాఖ ఉద్భవిస్తే, చివరికి మీరు ఏ స్పెషలిస్టు దగ్గరకి వెళ్లాలో చెప్పడానికి ఇంకో కొత్త శాఖ అవసరమవుతుంది.

బి. శర్మ (రాజమండ్రి)

ప్ర. వయస్సు 24. శాకాహారిని ఎత్తు '5.02' బరువు 35 కిలోలు. అందరూ నేను సన్నగా పుల్లలా ఉంటానంటారు. చిన్నవాడిలా కనిపిస్తున్నందున చాలామంది నాతో స్నేహంగా ఉండరు. కొన్ని ఉద్యోగాలు వదులు కోవల్సి వచ్చింది. ఒకోసారి ఈ అర్భకపు శరీరం చచ్చి పోవాలన్నంత బాధకలిగిస్తుంది. ఇపుడు ఎత్తు పెరగను కనుక లావయ్యే దారి చూపండి.

జ. పొట్టిగా ఉండటం, సన్నగా ఉండటం, అనేవి కొంత జన్యు లక్షణాలవల్ల, కొంత ఆహారపు టలవాట్ల వల్ల, ఎండోక్రైన్ గ్రంథి పనితీరు వల్ల జరుగుతుంది. మీరు సరైన వ్యాయామంతో, మంచి పోషకాహారం తీసుకోండి.

జి. వెంకన్న (ఊరుపేరు రాయలేదు)

ప్ర. వయస్సు20. నా ఎత్తు 4.6 లావుగా ఉంటాను. రోజూ వ్యాయామం చేస్తాను. కాస్త ఎత్తు పెరిగే దారి ఉందా?

జ. పొట్టివారము. ఏ జబ్బూలేదు. అయిదడుగుల కంటే కాస్త పొడవుంటే బాగుండును. ఆపరేషన్ చేస్తారా అని చాలా మంది రాస్తున్నారు. పొడుగు చేసే ఆపరేషన్ కూడా అన్ని ఆపరేషన్‌ల లాంటిదే. అంటే కొంత లాభం ఉన్నా లేని సమస్యలతో అపాయం కూడా జరగడానికి అవకాశం ఉంది. అందుకని సాధారణంగా వ్యాధి జనితం కాని పొట్టిదనానికి శస్త్ర చికిత్స సమర్థనీయం కాదు. అంతేకాక ఈ ఆపరేషన్లు ఖర్చుతో కూడుకున్నవి. చాలా సమయం వినియోగం అవుతుంది. ఉదాహరణకు 10 సెం.మీ. అంటే 4 అంగుళాలు పొడుగు చేయటానికి సుమారు 10-12 నెలలు పట్టవచ్చు. మీ జీవితంలో ముఖ్యమైన దశలో సంవత్సర కాలం మీరు మీ వ్యవహారాలకి దూరం అయినందువల్ల కలిగే నష్టం కంటే పొడుగు అవటం వల్ల ఎక్కువ లాభం కలుగుతుందనుకుంటే ఈ ఆపరేషన్ చేయించుకోవచ్చు. ఈ ఆపరేషన్ చేసి కాళ్లని 10 సెం.మీ. పొడుగు చేస్తే శరీరంలో మిగతా భాగానికి, కాళ్లకి ఉన్న నిష్పత్తి మారి కొంచెం వికారంగా కనిపించవచ్చు. కాళ్ల పొడుగయి, చేతులు అట్లానే ఉంటే చేతులు పొట్టిగా, వికారంగా కనిపించవచ్చు. మళ్లీ చేతులు పొడుగు చేయాలంటే ఇంకో ఆపరేషన్ చేయాలి.

10 సెం.మీ. పొడుగు చేయలంటే సుమారు 6 ఆపరేషన్లు - రెండు తొడలు, రెండు కాళ్ళు, రెండు చేతులు - అవసరమవుతాయి.

ఇదంతా చదివిన తర్వాత కూడా పొడుగవకపోతే జీవితంలో నష్టపోతామనుకుంటే అప్పుడు ఈ ఆపరేషన్ గురించి ఆలోచించవచ్చు. ●

---

"మనసు బాగోలేదు మావయ్యా."

కృష్ణమూర్తి నవ్వేసి, "ఓస్ అంతేనా, ఏమిటో అనుకున్నాను. బాగా ఉంటే దాన్ని మనసని ఎందుకనాలోయ్... మనిషిని అవస్థల పాలు చేయడమే దాని ఆదర్శం... నువ్వు దాన్ని తోసిరాజను.... అది నీకు జీ హుజూర్ అంటుంది. చిత్తం చిత్తం మహారాజా అనడం చూశావా... చిత్తవడం ఖాయం..."

విశ్వం చిన్నగా నవ్వి, కాసేపు ఆగి, తను రెండేళ్లుగా ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నదీ వివరించాడు. అరవిందతో స్నేహం, అది ప్రేమగా రూపుదిద్దుకోడం ఆమైనం వివరించాడు. ఆ తర్వాత తండ్రి సీతాపతి నుంచి ఎదురైన బెదిరింపులు హెచ్చరికలూ ఆ కథంతా చెప్పాడు.

"ఆయన ఇన్నేళ్లయినా మారలేదు మావయ్యా. అదే మంకుపట్టు... ఈయనతో అమ్మకు రోజా దినదిన గండమే... ఇంటిని పట్టించుకోడు... రాబి ఏమవుతుందో చెప్పడు... పగలు ఆఫీసు... రాత్రి క్లబ్బూ... ఇక అన్నయ్య వాసు... బొంబాయి వదిలి పెట్టి రాడు... పాతిక ఏళ్లు రాకుండానే జీవితంలో చేదునంతా చూడిన వాడిలా మాట్లాడతాడు..."

కృష్ణమూర్తి విశ్వం చేయిపుచ్చుకుని నతన చేతుల్లోకి తీసుకున్నాడు. "అన్నీ సవ్యంగా జరుగుతాయి. నువ్వు ధైర్యంగా ఉండు. మీ నాన్న చెడ్డవాడు కాదురా... కానీ ఆయన ఫాల్స్‌హుడ్‌లో పడ్డాడు. ఎవర్నీ నమ్మకపోవడం, అందర్నీ అనుమానించడం మా బావ ప్రత్యేక లక్షణాలు... కానీ, మనం భయపడకూడదు."

నేను గాని తన మాట కాదని అరవిందను పెళ్లి చేసుకుంటే అమ్మను చంపి తను చస్తానంటాడు."

కృష్ణమూర్తి నవ్వాడు... "చంపడం, చావడం ఈజీ అనుకున్నావేమిట్రా. ఒట్టి కబుర్లు. అంతే... ఆ నీకు చెప్పడం మర్చిపోయాను. మీ నాన్నను వాళ్లడిపార్ట్‌మెంట్ వాళ్లు ఓ రెండు నెలల డిప్యుటేషన్ మీద మా నగరం పంపిస్తున్నారు. నాన్న మధ్యాహ్నామే ఫోన్ చేశాడు. రేపు కమలను తీసుకుని తను కూడా వస్తున్నాడు."

"మరి మీరు యాత్రలకు వెడుతున్నారు కదా?"

"ఈ ఊరు, మా ఇల్లూ ఆయనేం కొత్తకాదు. మా ఇంట్లో ఇద్దరూ ఉంటే..." కృష్ణమూర్తి నవ్వేశాడు.

"అదేమిటి మావయ్యా?"

"చూదువుగాని... స్వకార్యం మీద వస్తున్న మీ నాన్నను మా ఇల్లూ, ఈ వాతావరణం, ఆపను పన్లు చేసుకుని వెళ్లిపోనివ్వదు. ఈ చెట్లూ, ఈ మొక్కలూ, ఈ పువ్వులూ... మా బావ సీతాపతి మురిపిస్తాయిరా, మైమరిపిస్తాయిరా..." కృష్ణమూర్తి గారు నవ్వుతూనే ఉన్నారు.

విశ్వం విస్తుపోయి మేనమామ వైపు చూశాడు. ఇంతలో అతని పక్కనే ఉన్న నీలి అంకెల అలారం 'వేళయ్యింది.. లేవండి' అంటూ తన విద్యుద్ధర్మంగా గణగణ మోగింది.

(ముగింపు వచ్చేవారం)